# మహిళలకు రక్షణగా షి టీమ్స్

**ఎస్సార్ నేషనల్ హై స్కూల్ లో అవగాహన**




**వరంగల్ వాయిస్, హనుమకొండ :** నేరాల అదుపులో విద్యార్థులు కీలకపాత్ర పోషించాలని వరంగల్ షీ టీమ్ ఎస్సై కంచి విద్యాసాగర్ అన్నారు. బుధవారం హనుమకొండ అడ్వకేట్ కాలనీలోని ఎస్సార్ నేషనల్ హై స్కూల్ లో విద్యార్థులకు సైబర్ నేరాలు, మహిళలపై అత్యాచారాలు, విద్యార్థులపై జరుగుతున్న అఘాయిత్యాల పట్ల అవగాహన కల్పించారు. విద్యార్థులు ఈవ్ టీజింగ్, గుడ్ టచ్ బ్యాడ్ టచ్, టి-సేఫ్ అప్ పై అవగాహన పెంచుకోవాలని సూచించారు. ముఖ్యంగా అమ్మాయిలు ఫేస్ బుక్, ఇన్ స్టా గ్రామ్ లాంటి సోషల్ మీడియాలో వ్యక్తిగత ఫోటోలు, వివరాలు పంచుకోవడంలో జాగ్రత్త వహించాలన్నారు. సైబర్ నేరాలు జరిగితే టోల్ ఫ్రీ నెంబర్ 1930 కి ఫిర్యాదు చేయాలన్నారు. సీపీ వాట్సాప్ నెంబర్ 8712685257, సీఐ నెంబర్ 8712685142, ఎస్సై నెంబర్ 8712685270 కి వాట్సప్ ద్వారా ఫిర్యాదు చేయాలన్నారు. ఫిర్యాదు దారుడి వివరాలను గోప్యంగా ఉంచుతామన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సార్ నేషనల్ హై స్కూల్ ప్రిన్సిపాల్ జి.ఫణిమోహన్ రావు, వైస్ ప్రిన్సిపాల్ షేరీన్, ఏఓ సాయి లత, పీఈటీ శివ కృష్ణ, షీ టీమ్ హెడ్ కానిస్టేబుల్ బి.సూర్యనారాయణ, ఉమెన్ కానిస్టేబుల్ సువార్త తదితరులు పాల్గొన్నారు.



# బెంగళూరు సదస్సుకు సంస్కృతాంధ్ర కళాశాల ప్రిన్సిపాల్

**20,21 తేదీల్లో జానపద - గిరిజన సాహిత్యం**



**వరంగల్ వాయిస్, కాశిబుగ్గ :** బెంగళూరు విశ్వవిద్యాలయం తెలుగు అధ్యయన శాఖ ఆధ్వర్యంలో డిసెంబర్ 20, 21 తేదీల్లో తలపెట్టిన తెలుగు, కన్నడ 'జానపద – గిరిజన సాహిత్యం' తులనాత్మకత జాతీయ సదస్సుకు వరంగల్ లోని శ్రీ విశ్వేశ్వర సంస్కృతాంధ్ర డిగ్రీ, పీజీ కళాశాల ప్రిన్సిపాల్ సోనబోయిన సతీష్ ఎంపికయ్యారు. అయితే 'తెలంగాణ బోనం–సంస్కృతి ఒక పరిశీలన' అనే అంశం పైన బెంగుళూరు విశ్వవిద్యాలయంలో సతీష్ పత్ర సమర్పణ చేయనున్నారు. సతీష్ గతంలో వివిధ విశ్వవిద్యాలయాల్లో నిర్వహించిన 26 జాతీయ సదస్సులతోపాటు 11 అంతర్జాతీయ సదస్సుల్లో పత్ర సమర్పణలు చేయడం జరిగింది. ఈ సందర్భంగా కళాశాల పాలకవర్గం, అధ్యాపకులు, విద్యార్థులు సతీష్ కు అభినందనలు తెలిపారు.

# కోటగుళ్లను సందర్శించిన విద్యార్థులు

మండల కేంద్రంలోని కాకతీయుల గణపేశ్వరాలయం కోటగుళ్లను బుధవారం చిల్పూరు ఎంజీఎం ఉన్నత పాఠశాల విద్యార్థులు సందర్శించారు. కాకతీయ శిల్పకళ సంపద అదరహో అంటూ విద్యార్థులు, ఉపాధ్యాయులు కొనియాడారు. రామప్ప దేవాలయం సందర్శన అనంతరం కోటగుళ్ళను సందర్శించినట్లు టీచర్లు తెలిపారు.
–వరంగల్ వాయిస్, గణపురం



# సమస్యల పరిష్కారానికి.. పోరాటాలే మార్గం

- సీపీఎం కేంద్ర కమిటీ సభ్యులు జి.నాగయ్య, జిల్లా కార్యదర్శి సాదుల శ్రీనివాస్

**వరంగల్ వాయిస్, మహబూబాబాద్ :** జిల్లా కేంద్రంలోని పెరుమాండ్ల భవన్ లో సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు సమ్మెట రాజమౌళి అధ్యక్షతన జరిగిన పార్టీ పట్టణ వార్డు భాద్యుల సమావేశంలో ఆ పార్టీ కేంద్ర కమిటీ సభ్యులు జి.నాగయ్య మాట్లాడుతూ స్థానిక సమస్యల పరిష్కారమే ఏజండాగా వార్డు బాధ్యులు ఉద్యమాలు రూపొందించాలని పిలుపునిచ్చారు. మహబూబాబాద్ పట్టణంలోని 36వార్డులో కమిటీలు వేసి సమస్యల అధ్యయానికి ఇంటింటికి సీపీఎం కార్యక్రమం ప్రజలనుంచి అనేక సమస్యలు వస్తున్నాయని అన్నారు. పొడుభూములకు పట్టాలు, స్మశాన వాటికలు, పింఛన్, రేషన్ కార్డులు, సైడ్ డ్రైన్, సీసీ రోడ్లు, పేదలు వేసుకున్న గుడిసెలకు పట్టాలు, అలాగే కాంగ్రెస్ ప్రకటించిన ఆరు గ్యారెంటీలను వెంటనే అమలు చేయాలనీ డిమాండ్ చేశారు. అర్హులైన ప్రతి పేదవాడికి ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలన్నారు. లేకుంటే ప్రభుత్వ భూముల్లో జెండాలు పాతి పట్టణంలోని ఇండ్లు లేని వాళ్లకు ఇంటి స్థలాలు ఇస్తామని అలాగే స్థానిక సమస్యల పరిష్కారానికై ప్రజా ఉద్యమాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సూర్నపు సోమయ్య, జిల్లా కమిటీ సభ్యులు సమ్మెట రాజమౌళి, పట్టణ కార్యదర్శి బానోతు సీతారాం నాయక్, వన్ టౌన్ ఏరియా కార్యదర్శి రావుల రాజు, టూ టౌన్ ఏరియా కార్యదర్శి అల్లి శ్రీనివాస్ రెడ్డి, పట్టణ కమిటీ సభ్యులు చింపిరి యాకయ్య, బానోతు వెంకన్న, హేమ నాయక్, కుమ్మరి కుంట్ల నాగన్న, చాగంటి భాగ్యమ్మ, నక్క సైదులు తదితరులు పాల్గొన్నారు.

# తిరుపతిలో అఖండ హరినామ సంకీర్తన



**వరంగల్ వాయిస్, శాయంపేట :** హిందూ ధర్మ ప్రచార పరిషత్ సారథ్యంలో శ్రీ రామదాసు భజన మండలి తెలంగాణ రాష్ట్రం అధ్యక్షుడు మాన్యపు సిద్ధేశ్వర స్వామి ఆశీస్సులతో శ్రీ రామదాసు భజన మండలి హనుమకొండ జిల్లా అధ్యక్షుడు మాందాడి రాజు ఆధ్వర్యంలో.. శాయంపేట మండల కేంద్రంలోని శ్రీ రామదాసు మహిళా భజన మండలి పత్తిపాక భక్తులు తిరుపతిలో అఖండ హరినామ సంకీర్తన నిర్వహించారు. శ్రీ తిరుమల వెంకటేశ్వర స్వామి పాదాల వద్ద బుధవారం సుమారు 3 గంటలకుపైగా భజన చేశారు. కలియుగ వైకుంఠం శ్రీ తిరుమల క్షేత్రంలో భజన సంకీర్తనలతో భక్తి భావం పెరిగి మానసిక ప్రశాంతత లభిస్తుందని, ఈ అవకాశం రావడం అదృష్టంగా భావిస్తున్నామని ఈ అవకాశాన్ని కల్పించిన హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రోగ్రామ్ నిర్వాహణ అధికారి రామ్ రెడ్డి కృష్ణమూర్తి, శ్రీ రామదాసు భజన మండలి తెలంగాణ రాష్ట్రం అధ్యక్షులు మాన్యపు సిద్ధేశ్వర స్వామి, శ్రీ రామదాసు భజన మండలి హన్మకొండ జిల్లా అధ్యక్షులు మాందాడి రాజుకి మహిళా భజన మండలి భక్తులు కృతజ్ఞతలు తెలిపారు.

**CHANGE OF NAME**

I Dandugula Ravi Raju F/o Sri Pragna (old Name) Presently Called Dandugula Sri Pragna Raj ( New Name) Resident of flat no:202, Thakur Singh Enclave Apartment, Near Kuc cross road, Vidhyaranyapuri, Hanmakonda District 506009,Telangana state, india & Solemnly declare.

**CHANGE OF NAME**

I Dandugula Ravi Raju F/o Sri Sahasra (old Name) Presently Called Dandugula Sri Sahasra Raj ( New Name) Resident of flat no:202, Thakur Singh Enclave Apartment, Near Kuc cross road, Vidhyaranyapuri, Hanmakonda District 506009,Telangana india & solemnly declare.

EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY GADDAM KESHAVA MURTHY, PRINTED AT MANIKANTA GRAPHICS, H.NO.4-10-121, KUMARPALLY, HANAMKONDA, WARANGAL URBAN DISTRICT-506001, TELANGANA STATE, PUBLISHED AT H.NO. 4- 7-138/1, KUMARPALLY, HANAMKONDA, WARANGAL.-506001. WARANGAL URBAN DISTRICT, TELANGANA STATE. EDITOR : GADDAM KESHAVA MURTHY. RNI NO: TELTEL/2021/80377, PHONE NO : 8008794162, MAIL ID : gaddamkeshavamurthy@gmail.com